రాగం: రామక్రియ

తాళం: ఆది

ఎవ్వడో కాని యెరగరాదు కడు
దవ్వులనే ఉండు తలపులోనుండు

1. ఎడయవు తన రెక్కలెగసి పోలేడు
కడు దాగుగాని దొంగయు గాడు
వడి గిందుపడును సేవకుడును గాడు
పెడగు గోళ్ళుపెంచు విటుడును  గాడు

2. మిగులాబొట్టివాడు మింటికిని బొడవు
జగడాలు తపసి వేషములును
మగువకై పోరాడు మరి విరక్తుడును
తగుగాపుబనులు సెంతయు దెల్లదనము

3 తరుణుల వలపించు తగిలి పైకొనడు
తురగము దోలు రౌతును గాడు
తిరువేంకటాద్రిపై దిరుగు నెప్పుడును
పరమమూర్తియై పరగు నీఘనుడు